## సింగరేణి కల్పిస్తున్న అవకాశాన్ని మహిళా

# ఉద్యోగులు సద్వినియోగపర్చువాలి

**కొత్తగూడెం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

కార్పొరేట్ ఏరియాలోని వివిధ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా బదిలీ వర్కర్, మహిళా జనరల్ మజ్దూర్లకు కార్పొరేట్ ఏరియాలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులలో ఉద్యోగ ఉన్నతి అవకాశాలు పొందుటకు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు కమిటీ సభ్యులైన జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం( పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, ఏసిఎంఓ ఎం.ఉషా ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం( పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, ఏసిఎంఓ ఎం.ఉషా మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం మహిళలకు, యువతులకు వారి అర్హతకు తగిన ఉద్యోగ నియమాకాలు చేస్తూ వారికి సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుంది పురుషులతో పాటు సమానముగా మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభతో సమాజంలో, దేశంలో ఎంతో గౌరవ ప్రతిష్ట పొందుతున్నారని, అదే విధముగా సింగరేణి సంస్థ ముఖ్యముగా బొగ్గు ఉత్పత్తి పై న ఆధారపడి ఉందని, సంస్థలో కారుణ్య నియామకము ద్వారా బదిలీ వర్కర్ ఉద్యోగం పొందే డిపెండెంట్లలో మహిళా అభ్యర్థులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారని, వారందరికీ కూడా సముచిత ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహించి వారందరికి ఉపరితల గనులలో, ఆసుపత్రులలో, డిపార్ట్మెంట్ లలోని వివిధ విభాలలో గుర్తించబడిన ఖాళీలు అయిన కన్వేయర్ ఆపరేటర్, పంప్ ఆపరేటర్, వాల్వ్ ఆపరేటర్(సర్ఫేస్), కుక్, కుక్ హెల్పర్, వెండర్, ఆఫీస్ అటెండెంట్, స్వీపర్, స్టోర్స్ ఇష్యూ మజ్దూర్, సాంప్లింగ్ మజ్దూర్, సెక్యూరిటీ గార్డ్ తదితర పోస్టులలో ఉద్యోగ ఉన్నతి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి మహిళా ఉద్యోగులు చేరటానికి పైన పేర్కొన్న ఖాళీల యందు తగు శిక్షణ పొంది అంకిత భావంతో సమర్ధవంతంగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కౌన్సిలింగ్ లో 76 మంది మహిళా ఉద్యోగుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం( పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, ఏసిఎంఓ ఎం.ఉషా, ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సైన్, డిజిఎం(పర్సనల్) బి.రాజగోపాల్, పర్సనల్ మేనేజర్ సివిఎస్. మూర్తి, ఇతర అధికారులు, కార్పొరేట్ ఏరియా సింగరేణి మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.





# బోరు ఏర్పాటు అడ్డగింత..

**కొత్తగూడెం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**

మినీ వాటర్ స్కీమ్ ద్వారా వార్డు ప్రజల దాహార్థిని తీర్చేందుకు కౌన్సిల్ తీర్మాణం మేరకు రూ 2లక్షలు మున్సిపాలిటీ నుండి నిధులు మంజూరు చేశారు. దీనిలో భాగంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో బోర్ పంపు కోసం జియాలజికల్ సర్వే బృందం వార్డులో నాలుగు చోట్ల నీటి కోసం పరిశోధన చేయగా హిందూ స్మశాన వాటికకు వెళ్ళే మూల మలుపు మీద ఉన్న ప్రభుత్వ స్థలంలో నీరు సంవృద్ధిగా ఉన్నట్లు అధికారులు గుర్తించి అక్కడ బోర్ వేస్తే స్కీమ్ ముఖ్య ఉద్యేశ్యం సంపూర్ణం అవుతుందని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు బోర్ వేశారు. అయితే కొందరు స్థానికులు అప్పటివరకు ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఖాజేదామనున్న వారి ఆశలపై నీళ్ళు చల్లినట్లు అవ్వడంతో నలుగురికి తాగు నీరు అందించాలన స్కీమ్‌కు అడ్డుపడుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. పైగా దీనిపై దుష్ప్రచారానికి తెరలేపుతూ ఎలాగైనా మినీ వాట్ స్కీమ్‌ను రద్దు చేసి స్థలాన్ని కబ్జా చేయాలనే దురుద్ధేశ్యంతో ఈ స్కీమ్‌ను అడ్డుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో తాగు నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు ఈ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. ఈ స్కీమ్ ద్వారా ప్రతి వార్డుకు రూ 2లక్షలు కేటాయించింది మున్సిపాలిటీ. కిన్నెరసాని పైపులైన్ సమస్యల వలన కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36వార్డుల ప్రజలకు తాగునీటి సమస్య తీవ్రంగా తలెత్తుతోంది. దీనికి తోడు వార్డు ప్రజలకు నీటి ట్యాంక్ ద్వారా నీరు అందిచడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనితో పట్టణ ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. పట్టణంలో నీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యాన్మయంగా ఈ స్కీమ్‌ను ప్రవేశ పెట్టింది ప్రభుత్వం. వార్డుల్లో నీటి సమస్య తలెత్తినప్పుడు ఏరియాలోనే బోర్ల ద్వారా నీటిని వార్డు ప్రజలకు సకాలంలో అందించేదుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకుని ఈ స్కీమ్‌ను అన్ని వార్డుల్లో త్వరితగతిన పూర్తి చేశారు. అయితే ఈ 24వ వార్డులో మాత్రం కొందరి స్వార్థం అక్కడి ప్రజలకు శాపంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాగునీటి రాజకీయాలు తగవని, ప్రజల ప్రయోజనార్థం తలపెట్టి మంచి పనులకు మోకాలొడ్డడం ఏంటంటూ బస్తీ వాసులు మండిపడుతున్నారు. ప్రభుత్వం వేసిన బోర్ పంపుకు మోటర్ బిగించకుండా అడ్డుకుంటున్న వారిపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మినీ వాటర్ స్కీమ్ ద్వారా వేసిన బోర్ పంపునకు మోటర్ బిగించి తమకు తాగునీటి ఎద్దడి నుండి ఉపశమనం కల్పించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు. కాగా ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు సైతం చేసినట్టు సమాచారం.



## దీక్షా దివస్ విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ**

**కొత్తగూడెం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ ధన్యవాదాలు తెలిపారు. దీక్ష దివస్ కార్యక్రమానికి జిల్లా టిఆర్ఎస్ ఇంచార్జీగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సభను ఉద్దేశించి ప్రసంగించారని, కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలను ఉత్తేజ పరుస్తూ గంభీరంగా సాగిన వద్దిరాజు రవిచంద్ర ప్రసంగం బహిరంగ సభలో హైలైట్‌గా నిలిచిందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం కొత్తగూడెం జిల్లాలోని సంఘటితరంగ, అసంఘటిత రంగ కార్మికులతో పాటు సింగరేణి కార్మికులు, సబ్బండ వర్గాల ప్రజలు కెసిఆర్‌కు మద్దతు తెలిపి తెలంగాణ ఉద్యమానికి మరింతగా పదును పెట్టారనీ, ఆ ఘనత ఉమ్మడి ఖమ్మం కొత్తగూడెం జిల్లా ప్రజలదేనని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రోజులు మధుర జ్ఞాపకాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## సిపిఎం టౌన్ కార్యదర్శిగా లిక్కి బాలరాజు ఎన్నిక

**కొత్తగూడెం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**



సిపిఎం కొత్తగూడెం టౌన్ కార్యదర్శిగా లిక్కి బాలరాజు ఎన్నికయ్యారు.ప్రగతి నగర్ లో జరిగిన టౌన్ మహాసభలో ఎక్కిగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యదర్శి వర్గ సభ్యులుగా భూక్యా రమేష్ డి వీరన్న యస్ లక్ష్మి నందిపాటి రమేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కొత్తగూడెం లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుతున్నామని తియజేసారు.ఇల్లాస్తలాలు హాస్పిటల్ క్రమబద్దీకరణ పట్టాలు బై పాస్ రోడ్డు తదితర సమస్యలపై తీర్మానాలు చేశారు.

# దీక్షా దివస్ గ్రాండ్ సక్సెస్

- **విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**
- **బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ**

**కొత్తగూడెం, నవంబర్29(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారని, ఈ సభ విజయవంతం కావాలని కృషి చేసిన ప్రతి ఒక్కరికీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో ఉద్యమంలో పాల్గొన్న రోజులు మరపురానివని, తెలంగాణ రాష్ట్రం సాధించుకునేందుకు తెలంగాణ బాపు కేసీఆర్ సారథ్యంలో సాగిన పోరాటంలో పాల్గొనడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. దీక్షా దివస్ సభకు హాజరైన ప్రజలను చూస్తుంటే రాబోయే 20 ఏండ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయమని అర్థమవుతోందని, ప్రజలు చేసిన పొరపాటు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు.